17 JUN 2021 ENADU

## రెండు నెలల వేతనం విడుదల

**యానాం:** యానాం పురపాలక సంఘం ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు 2020, సెప్టెంబరు, అక్టోబరు మాసాల వేతనం నిమిత్తం రూ.43.70 లక్షలు నగదును పుదుచ్చేరి ప్రభుత్వం విడుదలచేసినట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

## పాఠశాలల పునఃప్రారంభానికి సన్నాహాలు

**యానాం:** యానాంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 2021-22 విద్యా సంవత్సరంలో ఆన్‌లైన్ ద్వారా పాఠాలు బోధించేందుకు, పాఠశాలల్లో ప్రవేశాలకు ఏర్పాట్లు ఏవిధంగా చేయాలన్న అంశంపై విద్యాశాఖాధి

## పుదుచ్చేరి స్పీకర్‌ను సత్కరించిన గొల్లపల్లి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన భాజపా ఎమ్మెల్యే సెల్వంను యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సన్మానించారు. ఎన్నార్ కాంగ్రెస్, భాజపా కూటమి తరఫున సెల్వం ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. అధికార, ప్రతిపక్షనేతలు దగ్గరుండి సెల్వంను స్పీకర్ స్థానంలో కూర్చో బెట్టారు. ఈ నెల 21న నూతన మంత్రి వర్గం బాధ్యతలు చేపట్టనుంది.

**యానాం:** కృష్ణపట్నం నుంచి తెప్పించిన పసరు మందును యానాం వృద్ధాశ్రమం కార్యకర్తలు బుధవారం పంపిణీ చేశారు.

ANDHRA JYOTHI 17 JUN 2021

## ఆనందయ్య ఆయుర్వేదం మందు పంపిణీ



ఆనందయ్య ఆయుర్వేద మందు పంపిణీ చేస్తున్న దృశ్యం

యానాం, జూన్ 16: యానాం నియోజకవర్గంలో కరోనా మహమ్మారి సోకకుండా ఉండేందుకు నెల్లూరు ఆనందయ్య తయారుచేసిన మందును యానాం వృద్ధాశ్రమం ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు యానాం వృద్ధాశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే యానాంలోని ప్రజలకు ఉచితంగా అందించేందుకు ఇరవైవేల ఆయుర్వేద ఔషధ ప్యాకెట్లను బుక్ చేశామన్నారు. పలువురు దాతల సహకారంతో వచ్చిన మందును ఇంటివద్దకే అందజేస్తామన్నారు. గత రెండు రోజులుగా సుమారు 5వేల మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటివరకు 1500 మందికి ఇంటింటికీ వెళ్లి మందు అందజేశామన్నారు.

## స్పీకర్‌గా సెల్వం ప్రమాణ స్వీకారం



స్పీకర్ సెల్వంను సత్కరిస్తున్న యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి

యానాం, జూన్ 16: పుదుచ్చేరి అసెంబ్లీకి స్పీకర్‌గా ఎమ్బ్లమ్ సెల్వం ప్రమాణస్వీకారం చేశారు. బుధవారం ఉదయం 9.30 నిమిషాలకు స్పీకర్ సెల్వంచే ప్రోటామ్ స్పీకర్ లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం స్పీకర్ సెల్వంను ముఖ్యమంత్రి రంగసామి, బీజేపీ, ఎన్ఆర్ ఎమ్మెల్యేలు ఘనం గా సత్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్‌గా సెల్వం బాధ్యతలు స్వీకరించి అసెంబ్లీని ప్రారంభించారు. ఈ సందర్భంగా యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ స్పీకర్‌ను ఘనంగా సత్కరించారు.

17 JUN 2021 SAKSHI

## స్పీకర్‌కు ఎమ్మెల్యే సత్కారం



నూతన స్పీకర్ ఇంబ్లమ్ సెల్వమ్‌ను సత్కరించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ అశోక్

యానాం: పుదుచ్చేరి 15వ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన ఇంబ్లమ్ సెల్వమ్‌ను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సత్కరించారు. అంతకుముందు తొలిసారిగా కొలువైన జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే అశోక్ పాల్గొన్నారు.

## జీతాలు, పెన్షన్ల విడుదల

యానాం: మున్సిపల్ సిబ్బంది జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు రూ.43.57 లక్షల గ్రాంట్ ఇన్ ఎయిడ్ విడుదల చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం విలేకరులకు తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు చెందిన ఈ మొత్తానికి బిల్లులు సిద్ధం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

PRAJA SAKTHI 17 JUN 2021

## ఉద్యోగుల జీతాలు, పింఛన్లు విడుదల

ప్రజాశక్తి-యానాం

యానాం మున్సిపల్ సిబ్బంది జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు రూ.48 లక్షల 57 వేలు విడుదల చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విలేకరులకు తెలిపారు. 2020 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్ నెలల కాలానికి సంబంధించి ఈ మొత్తాన్ని విడుదల చేశారని తెలిపారు. జీతాలు, పెన్షన్లకు సంబంధించి బిల్లులను మున్సిపల్ కమిషనర్ సిద్ధం చేయాలని వాటిని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్ అండ్ ట్రెజరీకి ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. రెండు నెలల జీతాలు వచ్చేలా కృషి చేసిన ఎంఎల్ఎకు మున్సిపల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

Scanned with CamScanner